ప్రహసనములు

నాటకపు ఫార్సులు

1368

26 SEP 1922

ప్రకాశకులు:

నవకవితా కార్యస్థానము,

మచిలీపట్టణం.

1368/3122

1922

ప్రకటన.

నాటకములు.

	రూ.
ంపూర్ణభారతము	1-4-0
ర్ణోత్తరరామాయణము	1-4-0
ర్ణశ్రీకృష్ణచరిత్రము (పద్యములన్నియు భాగవతములోనివే)	1-0-0
ర్ణరామాయణము	1-0-0
షదీవస్త్రాపహారణము	1-0-0
తామణి (రామనారాయణకవులు)	1-0-0
తులసి	1-4-0
	0-12-0
ష్ణతులాభారము	0-12-0
జ్యధ్వజము	0-12-0

వచనకావ్యములు.

మహాభారతసారము	1-8-
భాగవతసారము	1-0-
శ్రీమద్రామాయణసారము (చిత్రపటశోభితము)	1-8-0
భారతయోధులు (,,)	1-0-0

నవకవితా కార్యస్థానము,

మచిలీపట్టణము.

ప్రహసనములు.

(నాటకపుఫార్సులు)

1368

2 8 SEP 1922

ప్రకాశితము:

నవకవితాకార్యస్థానము,

మచిలీపట్టణము.

వాణీ ముద్రాక్షరశాలయందు ముద్రితము.

1922

కాపీరైటు]

[వెల 0-8-0.

ప్రహసనము:— (1) పంచమహాపాతకుఁడు.

ఇందు వచ్చు పాత్రలు.

సుబ్బిసెట్టి— కోమటి

పంచమహాపాతకుడు— రాజు

మంత్రి—

చాకలిపేరిగాడు—

స్త్రీలు.

సుబ్బిసెట్టిభార్య—

ప్రహసనము 1.

(పంచమహాపాతకుడు)

రంగము:— [గృహద్వారము ముందు సుబ్బిసెట్టి ప్రవేశము]

సుబ్బి—(తలుపుకొట్టుచు) ఒసే! తలుపు. తలుపు. (జవాబు రాకపోవుటచే మరల గొట్టుచు) ఏమే! ఎంత పిలిచినా పలకవు. ఇంతసెము డొచ్చిందే.

(లోపలనుండి)

ఇదుగో! వస్తున్నా. ఊరికే తలుపు బాదుకొంటావెందుకు? నీగోలే నీదిగాని యింట్లో సంగతిచూడవు.

భార్య—(తలుపుతీసి) రవ్వెంతసేపు ఆగలేవూ? తలకునీళ్ళోసుకు… వుంటే!

సుబ్బి—నువ్వు తలకోసుకుంటున్నావన్న సంగతి నాకేం తెల్సు?

భార్య—ఒఖటా పని, యెన్నిటికని యేడవను. దొడ్డిసుట్టూ దడి కట్టించమంటే కట్టించవు. దిక్కుమాలిన గాడిదెలు, మేకలు వచ్చి తినిపోతూవున్నాయి. బీరపాదంతా దుంపశుద్ధైంది.

సుబ్బి—యేవన్నా తినిపోయాయేవిటి?

భార్య—యేడుపంతా యేవిటి? ఆసాకలోడి గాడిదొచ్చి తినిపోయింది. ఎన్నిసార్లు కొట్టూవున్నా వస్తూనేవుంది. ఎందాకాలని కాపలా కాయను. (ఎదుట చూచి తొందరతో) అదుగో! అదుగో! మ… వచ్చింది. (పోబోవును.)

సుబ్బి—వుండుండు. కాలిరగేస్తేనేకాని దీనికి బుద్ధిరాదు.

(నిష్క్రమించును)

భార్య—(ఎదుట జూచుచు) సంపు. దిక్కుమాలిన గాడిదె.

సుబ్బి—(ప్రవేశించి) కాలిరిగింది. దీనితల్లి సిగకొయ్య. ఇహమళ్లీమన దొడ్డికేసి చూడదు. (ఇంచుక యూరకుండి) పంచిడిచొత్తాను. (లోపలికిపోవును.)

తెరలో కేకలు)

భార్య—ఏమిటా కేకలు. (చూచుచున్నది.)

చాకలివాడు—(ప్రవేశించి) గొప్పోరైతే గొప్పోరులాగుండాలి కాని యిట్టాటిపనులు సేస్తారా? నోరులేని జీవం దానికేం తెల్సు. మనసులుకే చిగ్గుచరం లేకుండావుంటే. (కోమటి భార్యంజూచి) నీకేం బుద్ధిలేదాయేంటి గాడిద కాలిరగేశావు. పుట్టంగానేసరా. సదువు కొన్నోడికంటె సాకలోడుమేలన్నారు.

సుబ్బి—(ప్రవేశించి) ఏవిట్రా. మహా కేక లేస్తావు. గాడిదను వూరిమీద తోలి పాదులు తిండానికి వొనుత్తె యెవ్వరూరుకుంటారు?

భార్య—చూడుమరీ. గాడిదచేత పాదులన్నీ తినిపించింది కాకుండా కేక లెట్టున్నాడు. వొళ్లు వశంకాకుండా యేడుస్తున్నాడు.

చాక—అట్టానా. ఆగాడిదను కొట్టిన దెబ్బలు నిన్నుకొట్టే యెట్టా వుంటుందో.

భార్య—దిక్కుమాలిన ముండాకొడకా? నన్ను కొట్టావంట్రా. ఎచ్చుతగ్గులేకుండా మాట్టాడ్తావు. అట్టేపేలావంటే గాడిదకయినట్టే నీకు అవుతుంది.

చాక—(కోపముతో) సాకలోడంటే సులకనగా వుండాడుకామోసు! నాదెబ్బ యెప్పుడూ యెఱగరు. నువ్వు నన్ను కొట్టానన్నావుగాని నేను కొట్టుండా. దిక్కున్నసోట సెప్పుకోండి. (ఒకదెబ్బ వేయును.)

సుబ్బి— ఏవి. ఆపొగరు. మైలగుడ్డలుతికి బతికే ముండాకొడకా. తప్పతాగి అల్లరిసెయ్యడాని కొచ్చావు. ఆడదాన్ని చెయ్యి సేసుకొని యిల్లాచేస్తావుగా. నీదుంపతెగ. వేదీ! ఈ సారికొట్టు చెప్తాను. గొయ్యితీసి పాతిపెడ్తా! మదవెక్కి వేడుస్తానా వే?

భార్య—నీచేతులిఱగ, నీజిహ్వపడ. నీయిల్లు వల్లకాడైపోను. నువ్వు నాశనమైపోవ, నీ పెల్లాం తాడుతెగ. నీకడుపుకాల. నువ్వు మండిపోను. నువ్వెప్పుడు చచ్చిపోతావురా. నీకాష్టంకళ్లసూడా.

[illegible] గట్టిగ అత్తూవుండు. దగ్గఱ మొగుడుండాడని అనుకొన్నావేమో?

సుబ్బి—మొండిముండాకొడకా! నీకేవిభయం? వుండు రాజుగారితో చెప్పి రోగం కుదురుస్తా.

చాక—కోవటి బెదరింపులకు జడిసేవోణ్ణికాను. నిచ్చేపంవంటి గాడిదనుకాల్లిరగేసి నాకూట్లో దుమ్ముకొట్టారు. (నిష్క్రమించును)

[illegible]ర్య—వీడికేం పొయ్యేకాలం వచ్చిందో! కడుపుమీద కొట్టేను. కడుపంతా నెస్తూవుంది.

సుబ్బి—కడుపుతోగూడా వుండావు. వీడితల్లికడుపుకాలా. ఈడిదుంప తెగైవలసిందేగాని నీముఁడుతో పున కెందుకని వూరకొన్నాను. అయినా రాజుగారితో చెప్పి యీడిపొగరు తీయిస్తాను. రా. (చేయిబట్టుకొని లోపలికి బోవును)

రంగము:—(పంచమహాపాతకుఁడు — మంత్రి ప్రవేశము)

పంచ—మంత్రీ! దేవుళ్ళనీ, దేవతలనీ, ఉత్సవాలనీ మనరాష్ట్రింలో

వున్న జనులంతా తెగసొమ్ము ఖర్చుపెట్టకుండా, ప్రతిపురుషుడు పద్ధెనిమిదియేండ్లు వయస్సు దాటినది లగాయతు శక్తివున్నంతవరకు సురాపానము చేయుచుండవలెననిన్నీ, జూదమాడుచుండ వలెననిన్నీ, స్థితినిఁబట్టి వేశ్యలకుఁ దోడ్పడుచుండవలెననిన్నీ నా యాజ్ఞగా చాటింపు చేయించినావా? ఇందుకు వ్యతిరేకంగా ప్రవర్తించే వాళ్ళకి ఎక్కువ పన్ను వేయించడమే కాకుండా, కఠిన శిక్ష గూడా విధింపబడునని తెలిపినావా?

మంత్రి—— ఆజ్ఞ ప్రకారము చాటింపు చేయించినాను. తరువాత సంగతి యెట్లుండునో (ఎదుట జూచి) షావుకారు సుబ్బిసెట్టి రొజుకొనుచు బహుగత్తుకొని వస్తున్నాడు. ఎందులకో.

సుబ్బిసెట్టి——(ప్రవేశించి) మహారాజా! నేను మీంవాళ్ళో మాడలే... చాకలోడికింత పొగరా? వీడిచేతులు కాల. ఎక్కడికైనా పొమ్మంటే పోతాము. ఈవా[ళ] పొద్దున్నే లేచి నా భార్య యెవరి పాడు మొగం చూచిందో?

పంచ——సుబ్బిసెట్టీ! ఈ గంద్రగోళము యేమిటి? సంగతి చెప్పకుండా గోలయేమి?

సుబ్బి——తప్పత్రాగి నా యింటిముందుకు వచ్చి పిచ్చికూతలు కూయడమే కాకుండా అమ్మ! పీడితల్లిబొడ్డుపాక్క - చాకలి పేరిగాడు.

మంత్రి—— సెట్టీ - సంగతి తెమల్చక, మహారాజుగారికి శ్రమ యి[స్తు]న్నావు. చాకలి పేరిగాడేమిటి? త్రాగడం యేమిటి.

పంచ——త్వరగా అదేమిటో చెప్పు.

సుబ్బి—— రాజుగారూ, యేమని చెప్పను. సిగ్గు. సిగ్గు. ఈవాళ చాకలి పేరిగాడు మాయింటికి తాగివచ్చి మాదొడ్లో పాసు మేస్తూన్న... వాడిగాడిదను కొంచెం అదలించామని కోపంచేత, నా భార్యకడుపు

మీాద కొట్టినాడు. నాభార్య నిండుగర్భిణి. ఆదెబ్బయొక్క అదురుకు గర్భము జారింది. ఏలినవారు న్యాయం విచారించాలి.

పంచ—(ప్రక్కంజూచి) సేవకా? నీవుపోయి తక్షణం పేరిగాడిని తీసికొనిరా.

సుబ్బి—మహారాజా! ఆచాకలోడి మదవణచాలి. నాకు మహాగొప్ప చింత తెచ్చిపెట్టినాడు.

(సేవకుండు - పేరిగానితో ప్రవేశించును.)

చా-పేరి—పెబువులికి దండాలెట్టుండా.

పంచ—ఏమిరా! నీవు యీావాళ సుబ్బిసెట్టి యింటికివెళ్లి యీాతని భార్యను కడుపుమీాద కొట్టినావట.

చా-పేరి—(సుబ్బిసెట్టిని జూచి) ఓయబ్బో! కోవటోయన! పెభువులతో సెప్పి నాపాణం తీయించేదావనుకొన్నావా యేంటి. ఈరు ధర్మంయిచారించరూ. వుండుతమాసా సూసిస్తా. (రాజుతో ప్రకాశముగా) బాబూ! ఏలినోరికాడ ఆబద్ధం సెప్పడవెందుకు? నా గాడిద యీాళ్లదొడ్లోపడి పాడుమేసిందని నోరులేని జీవాన్ని కాళ్లిరగగొట్టినాడండి. దానిమూాలాన నాకెంతసష్టమో చిత్తగించండి. గుడ్డలు మోాయడానికి నాకు దిక్కు లేదండి. కూట్టో దుమ్మొశాడండి. న్యాయం యిశారించండి. దొరలు. మీాపాదాలకి మొక్కుతా. గులాపోణ్ణి.

పంచ—(సుబ్బిసెట్టినిజూచి) సుబ్బిసెట్టీ! నీఫిర్యాదు విన్నాను. ఈ చాకలి చెప్పినదిన్నీ విన్నాను. మొత్తము మీాద యిద్దరిలోను తప్పుంది కాబట్టి యెవరికీ నష్టంలేనిపంపిణీని తీర్పుచెప్తాను. వినండి సెట్టీ! నీవు వాని గాడిదకాలు విఱుగగొట్టుటచేత వానివృత్తికి భంగము గలుగును. కావున నీవాగాడిద కాలునకు కట్టుకట్టించి బాగుచేయించుతూ అది కుదిరేవరకు వాని గుడ్డలు నీవు మోాయు

చుండుము. (చాకలినిజూచి) ఓరీ! నీవుకొట్టుటవలన కోమటిభార్యకు గర్భముజారినది. నీవామెకు మరల గర్భము నిలుచునట్లుచేయుము. పొండు ఇక మాట్లాడకుడు.

సుబ్బి—రామ - రామ. ఇదెక్కడతీర్పు? ఇదేం రాజ్యం - అందుకనే కాలంవీలా మండిపోతూవుంది.

(అందరునిష్క్రమింతురు.)

సంపూర్ణరామాయణము రూ 1-6-0.

(నాటకము)

ప్రదర్శనమున కనుకూలముగను, కథయంతయు నుండి, పాత్రపోషణము, చక్కనిపద్యములు, మృదుమధురవచనము, గలిగిన సంపూర్ణరామాయణ నాటకము చదువదలంచినచో మాకే వ్రాయుఁడు.

నవకవితా కార్యస్థానము,

బందరు, కృష్ణాజిల్లా.

ప్రహసనము 2. వేశ్య

ఈ ప్రహసనమునందు వచ్చు పాత్రలు.

శ్రీధరరావు—బ్రాహ్మణుడు.

సుబ్బారావు—శ్రీధరరావుస్నేహితుఁడు. (బంట్రోతు వేషము వేసినవాడు.)

రామభద్రుఁడు—తార్పుకాడు. (శూద్రుడు)

నరసింహారావు. రామారావు. లక్ష్మీకాంతం. కామేశ్వరరావు.	(శ్రీధరుని జమీందారు వేషములో రంగనాయకి యింటికి సవారీలో కూర్చుండఁబెట్టి తీసికొని వెళ్లినవారు.)

—♦ స్త్రీలు ♦—

రంగనాయకి—వేశ్య.

నరహరి—వేశ్యమాత.

ప్రహసనము (2):—వేశ్య.

రంగము:—(శ్రీధరరావు—ప్రవేశము.)

శ్రీధ—(తనలో) నేనెంత ప్రయత్నం చేసినా ఆరంగనాయకి నాయుద్యమమునకు సమ్మతింపక యున్నది. అది నా మొగమెఱుగక పోయినను దానింటికి, నేను నాటకములలో రాజు వేషం వేసేవాడినని కబురు పంపించినను సమ్మతింపలేదు. మరే వేశ్యలు అందచందాలుచూస్తారా! వాళ్లకు డబ్బేప్రధానం. అందులో ఈముండకు మొదలునుంచి తుదవరకు ఒకటేడబ్బు. అల్లాటప్పుడు పాతికలు ముప్ఫైలు యియ్యడానికి, యీవాళ జమీందారు మోస్తరుగావుండి, రేపు అడుక్కొనితినే వాళ్లకు చెల్లిందిగాని నాబోటివాడికెక్కడ సాధ్యమవుతుంది. కంపెనీలో వేషాలు వేసేటందుకు యిచ్చే నెలజీతం పూటకూళ్లకు, బట్టలకు, అత్తర్వాఁ తలనూనెలకే కటాకటిగా సరిపోతుంది. మళ్లీస్వగ్రామంలోవున్న కుటుంబము చావవలసిందే. కంపెనీలలో వేషాలువేసీ యీ రాగికానిడబ్బులు కంపెనీ విడిచిపెట్టి మరోచోటికి వెళ్ళితేమారవు. (ఇంచుకయూరకుండి) నాకు రంగనాయకి విషయంలో మోహ సంబంధమైన పట్టుదల యేమీలేదుగాని, వేశ్యలలో రణపెంకియైన దానికిఁదగిన పరాభవము చేయువలెనని మాత్రము గట్టిపట్టుదల యున్నది.

సుబ్బారావు—(ప్రవేశించి) ఏమిరా! శ్రీధరా! ఆలోచిస్తున్నావు. నీకెప్పుడూ రంగనాయకి మీద నేభ్రాంతి. వూరికే లాభంలేని ఆలోచనలు ఎందుకు ఆలోచిస్తావు?

శ్రీధ—అవునురా. కాని, ఆరంగనాయకి యింటికి మనము యేలాగునైనా వెళ్ళి పరాభవించాలి, లేకపోతే కొంపలుమింగే మనకు వశముగాక పోవుట యేమి!

సుబ్బా—ఇది వకడివల్ల అయ్యేపనిగాదు. ఏదయినావేస్తే మంచి "ప్లాను" వెయ్యాలి. ఆలోచించిచూడు. ఒకఆట ఆడిద్దాము.

శ్రీధ—(ఆలోచించి) మంచి మార్గం సమయానికిస్ఫురించింది. సాధారణంగా యీవూళ్లో భోగమువాళ్ల యిళ్లల్లో తిరుగుతూ వుంటాడే, రామభద్రుడుని నీవెఱుగుదువా?

సుబ్బా—ఎరగకేమి! భోగంవాళ్లకు వాళ్లనీ వీళ్లనితార్చి పొట్టపోసుకుంటా వుంటాడు.

శ్రీధ—వాడిని మనమీరోజునే యేలానైనా పట్టుకొని, అసలుసంగతి వాడితో చెప్పకుండా డోకుపర్తి జమీందారుగారు వచ్చినారనియు, నీరాత్రి యింటికి వచ్చెదరనియు గబురు పంపుదాము. మనబోటి వాళ్లంటే పెంకిముండ. ఊ అనదుగాని, జమీందారుగారంటే సరేనంటుంది. తరువాత రాత్రి నెమ్మదిగా ఈసంగతి రామన్నకుగూడా తెలియనీయకుండా, మనలో యెవరైనా ఒకరు జమీందారు వేషము వేసికొనేది. ఒకడు బంట్రోతు. సవారీ మోసేవాళ్ళు మనవాళ్లై అయియుండాలి. ఆపళంగా వెళ్లేది.

సుబ్బా—మంచి యెత్తుయెత్తినావురా. కాని, జమీందారి వేషానికి నీవేతగినవాడవు. ఆలబ్జులు, ఆలటక్కులు, ఆఠీవి, ఆమాటల చమత్కారము నీవద్దనేయున్నది. ఇదికాకుండా కంపెనీలోగూడా నీవేరాజువు, ఈకార్యానికి గూడ నీవురాజుగానేయుండు. బంట్రోతు వేషము నేను వేస్తానులే. కాని పల్లకీబోయీల విషయమైయాలోచనగావుంది.

శ్రీధ—పరవాలేదు. లక్ష్మీకాంతం, రామారావు, నరసింహారావు, కామేశ్వరరావు, నేను చెప్పితే సరదాచేత యీపని కొప్పుకుంటారు.

సుబ్బా—ఇక అల్లాగయితే, రామభద్రుడిని పట్టుకొని తంతు నడుపుదాముర్రా.

(నిష్క్రమింతురు)

రంగము—(రంగనాయకి యిల్లు - రంగనాయకియు- వేశ్యమాత)

వేశ్య—అమ్మాయీ! ఎవరో డోరువర్తి జమీందారుగారు వస్తారని రామభద్రుఁడు చెప్పినాడే యింకా రాలేదేమి?

రంగ—వస్తారు. ఏదీయింకా పదిఘంటలు కొట్టలేదు. వీధితలుపుతీసి వుంచినావుకదా. ఆయన సవారీమీద వస్తాడట.

వేశ్య—ఈయన యెవరో యిదివఱకు మనము యెఱుగము. యిక్కడ కేదో పెద్ద పనిమీదనే వచ్చినాడట. యిటువంటి వాళ్ళ ప్రాపకం బాగావుండాలి. నీవు ఆయన్ని యేలాగు వలలో వేసికొని, తనగ్రామంవిడిచి యీవూళ్లోవుండేటట్టు చేస్తావో!

రంగ—ఈచదువు చిన్నప్పటినుండి చదివినదేకదా! విటులు వేశ్యలకు పెంపుడు కుక్కలేకదా! (ఎదుటఁజూచి) అదుగో! ఎవ్వరో! వస్తున్నారు.

సుబ్బారావు—(బంట్రోతు వేషముతోఁ బ్రవేశించి) జమీందారు గారు వస్తున్నారు.

రంగ—(తొందరతో) అమ్మా! వారి సంగతిచూడు.

(గదిలోకి పోవును)

[అంత సవారిలో యెక్కి శ్రీధరరావు ప్రవేశించును. సవారి మోయుచున్న స్నేహితులు సవారీ దింపుదురు.]

సుబ్బా—(బంట్రోతుచర్య నటించుచు) బాబుగారు దిగవచ్చును.

శ్రీధ—(సవారినుండి దిగును)

వేశ్యమా—ఈలా దయసేయండి. మీవంటివారిని గౌరవించు స్థితి యందున్నవారము కాము. (రంగనాయకి నుద్దేశించి) అమ్మాయీ! మన యిల్లు పావనం చెయ్యడానికి ప్రభువు వచ్చినారు. వారి నేలాగున గౌరవించెదవో. చిన్న దానవు.

శ్రీధ—(తనలో) ఇక్కడ అంతా నాటకము వేషమే నటించవలెను. (రాజశ్రీవిఁజూపుచు) అంతా భాగ్యవంతులే వుంటారు, దానికేమి. (ఇంచుక నడవగా రంగనాయకి ఎదురు వచ్చును).

రంగ—(దండముబెట్టి) రాజావారు యీలా దయచేయవచ్చును. (గదిలోనికి తీసికొనిపోయి) ఇక్కడ దయచేయుఁడు.

శ్రీధ—(తనలో) ఓహో! ఏమి! ఈ జగన్మోహన విగ్రహము. ఈరణ పెంకిముండ సునాయాసముగా మనవలలో పడినది.

సుబ్బా—(శ్రీధరునిఁ జూచి) బాబూ! బోయీలను సవారీ బసకు తీసికొని వెళ్ళమని సెలవిస్తారా! వుంచమని సెలవిస్తారా!

శ్రీధ—సవారీ తీసుకొనివెళ్ళి మళ్లీ తీసికొని రావడం యెందుకు? వుండమను. రెండు ఘంటలవగానే బసకు వెళ్ళుదాము.

సుబ్బా—(తనలో) ఆహా! నేడువీని యదృష్టం.

(నిష్క్రమించును).

రంగ—ఏలినవారు యిక్కడికెప్పుడు వచ్చినారు? ఇంకావుందురా?

శ్రీధ—(తనలో) ఇదినన్ను, అప్పుడప్పుడు నాటకములలో వేషములు వేసినప్పుడు చూచియున్నను నన్నుఆనవాలు పట్టలేదు. (ప్రకాశముగా) నేనుచాలా పెద్దపనిమీదనే యిక్కడికి వచ్చినాను. ఇంకా మాసం వుంటాను.

రంగ—సంతోషం. గంగానది చాటినేలమీద ప్రవహించినట్లు మీరు యీరోజున మాయింటికి వచ్చినారు.

శ్రీధ—నీ సౌందర్యమే యిందులకుఁ గారణము.

రంగ—నేనుతమ వినుతికి దగిన సౌందర్యవతినా?

శ్రీధ—సందియమేమి యున్నది? కాని, చిరకాలమునుంచి నామ స్సులో ఒకకోరిక వున్నది. ఆవిషయము నేను స్వయముగామాట్లా డవలెనని వున్నవుద్దేశం చేతనే, స్వయంగా వచ్చినాను. అసలు నిన్ను మావూరిలో వుంచుదామనే నాయభిప్రాయము.

రంగ—"రాజు తలచుకొంటే దెబ్బల కేమికొదువ" అన్నట్లు తమ దయవుంటే అదియెంతపని. నేనున్నూ తమబోటివారి ప్రాపకంలో వుండవలెననియే యున్నది. నాసంగతి మీరు విన్నారోలేదో కాని నేనుతక్కిన వేశ్యలవలె అల్లరిచిల్లరిగా తిరుగుదాననుగాను. ఏమి టోదిక్కుమాలిన వృత్తియైనను శాస్త్ర గౌరవముగానే బ్రదుకు తున్నాను.

శ్రీధ—(తనలో) ఈముక్కలు ప్రతివేశ్య నోటినుండి మామూ లుగావచ్చేవే. మనకు తెలియని టక్కుటమార గజకర్ణ గోకర్ణ విద్య లెక్కడఉన్నవి? (ప్రకాశముగా) ఆహా! నేనెఱుగనా! నీవు చిల్లర పద్దుల కాసపడే దానవుకావు. నేను మాత్రం సామాన్య వేశ్యల యిళ్లకు వెళ్ళుతానా?

రంగ—తమరనేక పర్యాయములు యీవూరికి వచ్చినట్లు తెలిసినది. మీదర్శనము చేయవలెనని నాకెంతో యభిలాషగావుంది. కాని, నాయంతటనేను తమ సన్నిధికి వస్తేఏమి ఆగ్రహం వస్తుందో, అనిన్నీ యెప్పటికైన మీదర్శనం దొరకకపోవునా యనికనిపెట్టుకొని

వున్నాను. ఈనాళ్లకు నానోము ఫలించినది. తమవిషయమై కబురు తెచ్చిన మనిషి యిట్టే వెళ్ళగానే, బాదంవారి అబ్బాయి స్వయము గావచ్చి యేమేమో చెప్పినాడు. నేను అతని రాకకు సమ్మతిస్తే యిస్తాడే అనుకోండి నూటపదహార్లు. అయితే దిక్కుమాలిన డబ్బు యెవరికి కావలెను? సరసత్వము, దర్జా కావలెను.

శ్రీధ—(తనలో) పాపము జమీందారుగారని యుబ్బి తబ్బిబ్బగునట్లు జేసి, డబ్బులాగుదామని వెఱ్ఱి మొద్దుకబురులు సాగించింది. మన దగ్గర యేమున్నది? (ప్రకాశము) నీవు డబ్బుపై ఆసగలదానవు కావనినాకు తెలియుదా! అల్లాటి దానవైతే నీకు గూడా గోపాలం మోస్తరు మేడయేవుండును. కానీ, పరవాలేదు. భగవంతుడు న్నాడు. ఈవాళ మనమెందుకు కలుసుకొన్నామో!

రంగ—నాఅదృష్టం పండడానికే. నాదిమాత్రము ఒక్కమనవి వుంది, తమరు యీవూళ్లో వున్నన్నాళ్ళు మా యిల్లు పవిత్రంజేసి పోవలెను. మీసేవ జేసికొని ధన్యురాలనయ్యెదను.

శ్రీధ—(తనలో) ఇది అమాంతంగా గోతులో పడిపోయేమాట వెయ్యవలెను. (ప్రకాశముగా) నేనావిషయమై వాగ్దానము సేయలేను. నేనే యిక్కడకు వచ్చుట బాగుగ నుండదు. కాని నీవు నా బసకు ప్రతిదినమును రావచ్చును. అచ్చట నెవ్వరునుండరు. ఊరిబయట నున్న "లోకల్ ఫండు" సత్రంలో బసచేసినాను. (ఇంచుక యూరకుండి యేదియో సన్మానము చేయనెంచిన వానివలె) అన్నట్లు, మఱచిపోయితిని. బంట్రోతుని పిలువు. వాడిదగ్గిఱ లెక్క వున్నది. నిన్ను గౌరవించవలెను.

రంగ—(తనలో) ఎట్లయినను నీతడిచ్చటనున్న దినములలో నాయొద్దకు వచ్చునట్లు జేసితినేని, యొకమారుగా ఎక్కువ సత్కారము సేయును. (ప్రకాశముగా) నావిషయమై మీరిప్పుడు శ్రమపడ

వద్దు. మీరీగ్రామము విడుచునప్పుడు తమకరుణ ననుసరించి యను గ్రహింపవచ్చును.

శ్రీధ—(తనలో) గోడమీద పిల్లిమోస్తరుగా దాటవచ్చును. (ప్రకాశముగా) నీకు మా యందట్టి గౌరవమున్న మంచిదే. కాని రేపు రాత్రి నీవు మాబసకు వస్తావా? వస్తానంటే నేను తగిన కంజాయింపు చేయిస్తాను.

రంగ—తమ యాజ్ఞకు నే నన్యథా నడుచుకొంటానా?

శ్రీధ—(తనలో) నెమ్మదిగా రేపురాత్రి దీనిని లోకల్ ఫండు సత్రానికి గూడా వచ్చేటట్లుజేసి అక్కడ పరాభవించవలెను. (ప్రకాశముగా) అబ్బా! చాలా ఉక్కగావుందే. ఎక్కడా గాలి రావడం లేదు.

రంగ—పోనీయండి, ఆ వసారాగదిలో దయచేయుదురుగాని రండి. అక్కడికి చెట్లగాలివస్తుంది.

(నిష్క్రమింతురు)

రంగము—(ప్రదేశము – సత్రము:—శ్రీధరరావు, సుబ్బారావు)

సుబ్బా—ఒరే! నీవు నిన్నటిరోజునమాత్రం మహాభోగం అనుభవించినావురా. నిన్నమాత్రం నీవు నిజంగా దేవేంద్రుడవే!

శ్రీధ—పాపము. రంగనాయకి జమీందారుగారే అనుకొన్నది. గంపంత ఆశపెట్టినాను. అబ్బా! ఆముండ యెన్ని కొంపలార్పింది అనుకొన్నావు? కాని యీవాళ దానిబుఱ్ఱ మనము గొరగాలి.

సుబ్బా—(ఎదుటజూచి) అదిగో! ముండ, జట్కామీద తల్లితో గూడ వచ్చినది. నీవు మాట్లాడకుండా నీస్థానాన కూర్చో.

శ్రీధ—(ఇంచుక నడచి కూర్చుండును)

(వేశ్యమాతయు — రంగనాయకియు — ప్రవేశము)

వేశ్య—అమ్మాయీ! రాజాగారు వున్న సత్రం యిదేకదా!

రంగ—ఇదే అని చెప్పినారు. అదిగో! అక్కడ యెవరో వున్నారు. నెమ్మదిగా కనుక్కో.

వేశ్య—(బంట్రోతు వేషముననున్న సుబ్బారావును జూచి) డోకుపర్తి జమీందారుగారు దిగింది యిక్కడనేనా?

సుబ్బా—ఇదిగో వచ్చారూ! రాత్రి యింతలోకే మరచిపోయావూ!

వేశ్య—పెద్దముండను, జమీందారుగారితో రాత్రి వచ్చిన యతడవు నీవేకాదూ!

సుబ్బా—అదేమిటి! రంగనాయకిని అక్కడ నిలబెట్టినావు. లోపలికి రమ్మను. బాబుగారు మీరువచ్చినారాయని యింతకుముందే అడిగినారు. రమ్మను.

వేశ్య—(రంగనాయకి దగ్గరకువచ్చి) అమ్మాయీ! దొరగారు వున్నారట. రా.

రంగ—(ఇంచుక నడచును.)

సుబ్బా—అలా వెళ్లు. బాబుగారక్కడవున్నారు.

రంగ—(శ్రీధరరావును సమీపించి దండము బెట్టును.)

శ్రీధ—ఇదిగో! వచ్చినావూ! (సుబ్బారావును జూచి) ఏమోయి జవానూ! నీళ్లెక్కి వచ్చిన జట్కా మనిషికి కిరాయియిచ్చి పంపెయ్యి. వాడుకని పెట్టుకుని వుండడమెందుకు? - తెల్లవారజామున వెళ్లేటప్పుడేదో బండి తీసుకొని రావచ్చును.

సుబ్బా—చిత్తము. (నిష్క్రమించి వెంటనే ప్రవేశించి) బాబూ! పంపి వేసినాను.

శ్రీధ—సరే! నాకోసం యికనెవరైన వస్తే పడుకొన్నారని చెప్పు.

సుబ్బా—చిత్తం- (వేశ్యమాతనుజూచి) నీవిక్కడ యెందుకు-పాపము- నల్లమందు అలవాటుంది కాబోలు. కునికిపాట్లు పడుతున్నావు. అక్కడ పడుకోవచ్చును. రా-

వేశ్యమా—పెద్దదాన్ని -

(సుబ్బారావు, వేశ్యమాత నిష్క్రమింతురు).

శ్రీధ—చెప్పినట్లు మఱచిపోకుండా వచ్చినావు.

రంగ—తమవంటివారికి మాటయిచ్చి దానికి భంగంకలగ జేస్తానా!

శ్రీధ—రంగనాయకీ! నేను నిన్ననే ఒక చిన్న సంగతి అడుగుదా మనుకొని అయినా యెందుకని వూరుకొన్నాను. ఎప్పుడయినా నీకు బ్రాందీపుచ్చుకొనే అలవాటు వున్నదా?

రంగ—చివరకిదా మీరడుగ దలచినది. నేనేమిటో అనుకొన్నాను.

శ్రీధ—నువ్వు సిగ్గుపడకు - సాధారణంగా మీలో కొందఱు ఈ విషయంలో అలవాటు పడియుంటారు. పాపాచలం యిందులో గురువే.

రంగ—ఏమిటో! ఎప్పుడయినా సరదాకిగాని అదేవిధంగా అలవాటు లేదు.

శ్రీధ—ఏపనైనా సరదాకే. చూడు - ఎదురుగావున్న గూట్లో బుడ్డీన్నీ - సీసా వుంది అందుకో.

రంగ—(తెచ్చి) అబ్బో! చాలాఖరీదయింది తెప్పించినారే!

శ్రీధ—ఇది బుడ్డి పన్నెండు రూపాయలు.

రంగ—తమకేం ప్రభువులు.

శ్రీధ—(బ్రాందీని గ్లాసులోపోసి) ఊ - కానీ-

రంగ—తమవంటి వారిదగ్గిఱ యీలాటి పనిచేయడానికి చాలా భయంగా వుంటుంది - ముందు మీరు పుచ్చుకోండి-

శ్రీధ—దీనికి వంతేమిటి - (ఇచ్చును)

రంగ—(అందుకొని) అబ్బో చాలావుందే.

శ్రీధ—అదియెంత - కానీ,

రంగ—(పుచ్చుకొనును)

శ్రీధ—(తనలో) రెండునిముషము లేవో మాటలతో కాలక్షేపం చేస్తే దీని ప్రభావం కనిపిస్తుంది.

రంగ—రాజాగారూ! కంటి కన్ని వస్తువులు తిరుగుతున్నట్లున్నాయి. (నిద్రనటించును)

శ్రీధ—(తనలో) దీనికి ప్రపంచగోష్ఠి తప్పింది- ఇంక మనము తలచిన పని త్వరగా జేసికొని ఉడాయిద్దాము.

(రంగనాయకి మెడలోని వస్తువులు - మురుగులు మొదలగునవి తీసికొని)

ఇక్కడికి సర్వమంగళం చేసినాను. ఇది యింకా రెండు మూడు ఘంటలకుగాని లేవదు. ఇక నేను సుబ్బారావుతో అవతలకు జారుతాను. (ఈవలకు వచ్చును).

సుబ్బా—(వచ్చి) ఒరే! వృద్ధవేశ్య నిద్రలోవుంది. మనమనుకొన్న పని అయినదా!

శ్రీధ—ఓ! ఇంక మనమూ సీసాలు - గుడ్డలు - అవతల పారవేసి పోదాము- రా- ఆ ట్టేసేపు వుండడం యెందుకు?

(ఇద్దరును నిష్క్రమింతురు).

రంగ—(మేల్కొని కన్నులనలుపుకొనుచు) అబ్బా! చాలానిద్రపట్టినదే. తెల్లవారకముందే యింటికి వెళ్లితే బాగావుంటుంది. (ప్రక్కంజూచి) రాజాగారేరి? ఇదేమిటి? నన్ను యిక్కడవుంచి యెక్కడికి వెళ్లినారో. (ఇటునటుచూచి) ఎక్కడా లేరేమిటి? ఆశ్చర్యంగా వుందే. (మెడఁ జూచుకొని) అయ్యో! కొంపమునిగింది. రాజాగారు నన్ను నట్టేటిలో ముంచినారు. ఇంకేముంది. (ఇవతలకువచ్చి నిద్రించుచున్న తల్లినిజూచి) అమ్మా! అమ్మా! వల్లకాటినల్ల మందు మత్తు, ఎప్పుడూ నిద్రేనా?

నర—(మేల్కొని) ఏమే.

రంగ—ఏమేయేమిటి! దిక్కుమాలిన జమిందారు మనకు యెక్కడ దాపరించాడో! మననోట్లో మన్నుకొట్టినాడు. రాజాగారని ఆనపడినాము. మనల క్షౌరంచేయడానికే యిక్కడికి వచ్చేటట్టు చేసినాడు. అయ్యో ఇక్కడ ఎవరూ లేరమ్మా వెందారి?

నర—ఇదేంఖర్మమే! ఇక్కడ బంట్రోతు యేడి?

రంగ—బంట్రోతు లేదు ఎవడూ లేడు. ఇదంతా మనలను మోసం చెయ్యడానికే ఆరోజున సవారియెక్కి వచ్చినన్ని, యీవాళ యీలాచేసిన్ని మోసము చేసినారు. ఇక్కడికిఇన్నాళ్లనుంచి, వాళ్లనీ వీళ్లనీ మోసం చేసి సంపాయించి చేయించుకొన్న నగలన్నీ దొంగజమీందారు మొగాన్ని పెట్టినాము, ఇంకెవ్వరితో చెప్పుకొన్నా లాభంలేదు. దురాశదుఃఖానికి చేటన్నారు. ఇంక నోరు మూసుకొని అవతలకు పోదాంపద.

(నిష్క్రమింతురు)

ప్రహసనము — (3) :—మాయరాణి

ఇందు వచ్చు పాత్రలు.

పురుషులు :—

రామసింగు }
జగన్నాథరావు } దేశద్రిమ్మరులు.

శంకరలాల్ — నగలవర్తకుఁడు.

వెంకన్న పంతులు—శంకరలాల్ గుమాస్తా.

పోలీసు ఇనస్పెక్టరు - }
,, జవాను }

స్త్రీలు :—

పిచ్చి. (మాయరాణి.)

ప్రహసనము (3) మాయరాణి

[ప్రవేశము:— రామసింగు - జగన్నాథరావు:—]

జగ—ఒరే! రామసింగూ! దొంగతనం చెయ్యడానికి కూడా మంచి నేర్పరితనం వుండాలి, వెధవ దిక్కుమాలిన వుద్యోగాలు చేసి నానావస్థలు పడడంకంటె యిది మహా సదుపాయంగా వుంది; కాని హరిహర బ్రహ్మాదులకైన పట్టుబడకుండా వుండాలి.

రామ—మరే. మనం పట్టుపడతామా! ఎక్కడపని అక్కడ చేసుకొని పంజాబుమెయిల్ మోస్తరుగా వెళ్లడమే! ఇంతవరకు మనము యెక్కడా చిక్కలేదుకదా! ఈపట్టణంలో మనం వేసేపాచికతో, యికనుంచి యిలాటి వేషాలు మానివేసి బ్రతికియున్నంతకాలం కాలుమీద కాలు వేసుకొని కూర్చుండేటట్లు వుండాలి.

జగ—అందుకనేగా మనము యిక్కడకు వచ్చింది. కాని బంగాళా అద్దెవగైరాలు చాలాజాస్తీగావున్నాయి. పెండ్రాళే వ్యాపారం చూస్తేనేగాని వీలుపడదు. మనంవేసిన వదంతిని బట్టి రోజు మన దగ్గరకు షరాబులువచ్చి రాణీగారిచేత మానగలు కొనేటట్టు చేయించండని యెవరుమట్టుకువారే అడుగుతున్నారు.

రామ—ఆవిషయంలో వాళ్లకు మనము యేమీ మొగమాటం కనపరచకూడదు. అంతా రాణీగారు స్వయంగా వచ్చి బేరమాడు కొంటారని చెప్పుతూ వుండాలి.

జగ—నువ్వులేనప్పు డెవరో శంకరలాల్ అను గొప్పనగలవర్తకుడు వచ్చిఅడిగితే అలాగేచెప్పినాను.

రామ—(ఎదుట జూచి) అదిగో ఆయింటిముందు నిలబడ్డదాన్ని చూచావు. అది వ్యభిచారంవృత్తి మీాద జీవనంచేసేదానిమోస్తరుగా నే వుంది.

జగ—(జూచి) ఇంకా సందేహంఎందుకు? బాపతువారి చిట్టాలో పడ్డే. ఇల్లాటి ముండను ఒకదాన్ని సంపాయిస్తే ఇక్కడమనమను కున్నపని చులాగ్గా అయిపోతుంది.

రామ—అదిగో! అది యీాలాగేవస్తూవుంది. మన పైలాపచ్చీసు వేషం చూచింది. రానీ!

(పిచ్చి—ప్రవేశము)

పిచ్చి—అప్పుడే- రైలువచ్చేవేళ అయినది కావోసు (ఎదుటజూచి) వీరెవరు? ఈవూరికి కొత్తఘటాల్లావున్నాయి. మొకాలుచూస్తే నాకు కాస్తలాభించేటట్టేవున్నది. (రామశింగు, జగన్నాధరావు చూచునట్లు కొంచెము పైటసర్దుకొనును)

రామ—ఒరే ఇది బల్ పక్కా ముండ

పిచ్చి—(కొంచెము సమీాపించి) ఏవూరు మీాది?

రామ—మాది కాష్మీర్. మీాది యేవూరు?

పిచ్చి—ఇప్పటికి యీావూరే.

జగ—అల్లా చెప్తావేమి?

పిచ్చి—అనుమటి. ఎప్పటి కెక్కడవుంటామో యేం తెలుస్తుంది.

జగ—నీకు పిల్లలు జల్లలు సంసారం యేమిలేదూ?

పిచ్చి—అందఱు వున్నారు. గంగలోవాళ్ళు పెట్టిపోయనివాళ్ళు.

జగ—నీకు మొగుడు లేదూ?

రామ—ఎందుకురా అల్లాఅడుగుతావు. సంగతి తెలియటంలేదట్రా! (పిచ్చిని జూచి) ఈలావచ్చేసి యెన్నాళ్ళయిందేమిటి?

పిచ్చి—ఏమిటో దుర్బుద్ధిపుట్టి బంగారమువంటికాపరం పాడుజేసుకొని వచ్చినాను. ఇప్పుడేడిస్తే ఏమిలాభంవుంది. ఆర్చేవాళ్లా? తీర్చేవాళ్ళా?

రామ—పోనీయెవరినైనా ఒకరినైనమ్ముకొని వుండలేకపోయినావా?

జగ—వెఱ్ఱిప్రశ్నలు వేస్తావేమిటిరా? ఇల్లు బయలుదేరకుండానే వుండాలిగాని బయలుదేరితే లాభం లేదు.

పిచ్చి—ఏంచెయ్యమన్నారు పొట్టకోసం.

రామ—ఇదా వ్యాపారం. ఇప్పుడెక్కడికి యీ వెళ్లడం?

పిచ్చి—రైలుస్టేషనికి. రైళ్లమీదతిరిగేవారిని బ్రాహ్మణులబసకు పిల్చుకొనిపోతూవుంటా.

రామ—ఓహో! యిదోటనా నీకు? ఎవరిహోటేలులోనైనా వున్నావాయేమిటి?

పిచ్చి—ఇక్కడ రమణయ్యగారి హోటెల్ అనివుంది. అక్కడ వుంటున్నాను. ఆయన కాస్తకనిపెట్టి వుంటూవుంటాడు.

జగ—సరే ఇహనేమి రైలుదగ్గిఱకూడ కాస్తదస్తువసూలు పనిచేస్తూవుంటావు.

పిచ్చి—(నవ్వుచు)

రామ—ఈవూళ్లోవుండి యీ అవస్థయేమిపడతావు? హాయిగా మావూరురా! నాకు భార్యాబిడ్డలులేరు. కాశ్మీరమహారాణిగారిదగ్గిర నాకు వుద్యోగం - నాఆధీనంలో వుందుగాని. నిన్ను మహారాణితో సమానంగా చేస్తాను. కావలసిన నగలు కోరుకొన్నబట్ట.

జగ—అవును. యిక్కడవుండి వాళ్లనీ వీళ్లనీ దేవిరించడ మెందుకు? మేము వూరు వెలుపల నున్న పెద్దమేడలో బసచేసినాము. మా మహారాణిగారు రేపో యెల్లుండో యిక్కడకువస్తారు. అందుకోసం కనిపెట్టుకొని వున్నాము. నీవు ఒకసారి అక్కడకువచ్చి మాదగ్గిర్జా చూడు. మాటలవల్ల ప్రయోజనంలేదు. నీపుణ్యంబాగుండబట్టే, యీవాళ నీకు మేము కనిపించినాము.

పిచ్చి—(తనలో) వీళ్లు చెప్పిన మాట బాగానే వుంది. కాని, ఆనక భోంచేసి అక్కడకు వెళ్లిసావుకాశంగా మాట్లాడుతాను. (ప్రకాశముగా) నేను ఆనక మీరు దిగిన బసకువస్తాను.

రామ—నీ అదృష్టం బాగుంటేవస్తావు. మేముచెప్పవలసినది చెప్పినాము.

పిచ్చి—తప్పకుండవస్తాను. (నిష్క్రమించును.)

రామ—జగన్నాధమామా! ఇది ఆనకవస్తుంది. ఏలాగో దీని కన్నుగప్పి మనదగ్గిరవుంచి దీనిద్వారా మహారాణి తంతు నడుపుదాము. రా—(నిష్క్రమించును)

రంగము:—(బజారువీధి:—సవారిలో పిచ్చికూర్చుండును. బోయీలు తీసికొనిపోవుచుందురు. సవారివెంట-రామసింగు-జగన్నాధరావు నడుచుచుందురు)

రామ:—ఓరే! ఈముండకు అన్నీ నేర్పిపెట్టినాము. మనం ఒకటంటే యిది రెండంటూవుంది.

జగ—ఈ వెంటముండ పూర్వజన్మంలో యేదో కాస్తపుణ్యంచేసుకొంది. అందుచేత యీవాళ సవారీభోగ మబ్బింది.

రామ—ఏమయితేనేమి! మనపనికాస్తా మాటదక్కించితే అదేచాలును. (సవారీబోయీలను జూచి) ఆట్టే అరవకండోయి. రాణీగారికి

విసుగుగావుంటెంది. (జగన్నాథరావును జూచి) అదుగో! మొన్న మన దగ్గిరకువచ్చిన శంకరలాలు అక్కడ నిలఁబడినాడు.

జగ—అది అతనియిల్లే. కొట్టూ యిక్కడనే వుందిగా.

రామ—అవును లే.

(శంకరలాల్ ప్రవేశించును.)

శంక—(జగన్నాథరావును, రామసింగును జూచి) రామ్. రామ్. మహారాణీసర్కార్ స్వయంగా నగల్ బేరానికి వచ్చినారాయేమ్మి?

రామ—ఆసంగతి మేము యిదివరకే చెప్పినాముకదా!

శంక—మహారాణీసర్కారు యెప్పుడుదయచేస్తారుఅనివున్నాము. కొత్త కొత్త వింతవింత నగల్, రత్నసరుకు బనాయించి చేయించివుంచినాము. దయచేసి సవారి మాకొట్టువద్ద దింపిస్తే సర్కార్కు అన్నీ షూపిస్తాము.

జగ—క్యాహామెజీ! సేట్. సవారి నడిరోడ్డుమీద దింపవలెనా?

శంక—అట్లా మేము చెప్తాం? సర్కారు సవారి మాయింటిలోనికి రానియ్యండి. షరాకత్ గా సావడిలోవుంటే అన్నీ చూపిస్తాము. తరువా మహారాణి కా మేహార్బాన్.

రామ—(సవారిలో పిచ్చితో మాట్లాడినట్లు నటించి) సేట్జీ! రాణి సర్కారు గౌరవానికి మీమందిరం తగినట్లు వుందని సెలవిస్తున్నారు. కాబట్టి సవారి లోపలకిరానిస్తాం తగిన కంజాయింపు చేయించండి.

శంక—వారు యెప్పుడు దయచేస్తారని మేము యెదురుచూస్తున్నాము, అంతా తయార్ సవారి లోపలికి రానియ్యండి.

(బోయీలను జూచి) సవారి లోపలికిరానియ్యండి (అంత సవారినిశంకరలాలు గృహములోనికి దీసికొని పోవుదురు)

శంక—(జగన్నాధరావు రామసింగులనుజూచి) మహారాజ్! యీకుర్చీల మీదకూర్చోండి. మాది చిన్నయిల్లు, మీకు తగిన గౌరవంమేము చెయ్యలేము.

జగ—ఈపట్టణములో వున్న వర్తకులలోకి నీవు చాలాపెద్దవాడవని విన్నాము. ఇంత పెద్దమేడ యెవరికి వున్నది?

శంక—(పళ్లెములో కొన్ని పండ్లు తెచ్చి) మహారాణీగారికి సమర్పించండి

రామ—వారికి యివి అన్నీ అక్కరలేదు. అయినా వారిమీద భక్తి చేతయిచ్చినారు కాబట్టి యిస్తాం.

(పళ్లెముపుచ్చుకొని సవారిలో పెట్టును.)

పిచ్చి—(సవారితలుపు కొంచముగా తీసి) సేట్! వోసాబ్బైకు! తుమారాకాం జల్దీకరో! క్యాక్యా హై జల్దీ బతావ్.

శంక—బతాతే సర్కార్- (నగలపెట్టెను తెచ్చి ఒక్కొక్కవస్తువ తీయుచు- రామసింగును జూచి) దేఖో మహారాజ్! ఇది ముక్కుకు తగిలించే పుడక. దీనిరాయి వజ్రం- కిమ్మతు రెండువందలయాబై రూపాయలు. రాణీసర్కార్కు చూపించండి (నగ యియ్యగా పల్లకీ లోనున్న పిచ్చికి రామసింగుయిచ్చును)

పిచ్చి—(అందుకొని) హైసావాస్తే హంకు కైకు- బడాబడా కిమ్మతుకా మాల్ బతావ్.

శంక—అచ్ఛా! సర్కార్! భోత్ బడాబడా హాయ్- దేఖో- (రామసింగును చూచి) ఇదిచూపించండి- పచ్చల్ పతకం అంతా రత్న సరుకు ఖరీదు 15000 వేల రూపాయలు.

రామ—(పతకము పుచ్చుకొని పిచ్చికిచ్చును.)

పిచ్చి—అచ్ఛా! హమ్కుహోనా! దూస్రా బతావ్-

రామ—రాణీసర్కారు కావలసినవి వుంచుకొని తక్కినవి మీకు యిచ్చేస్తూ వుంటారు వారిదగ్గిరవుంచుకొన్నవి మీరు ఒకచోట వ్రాసుకోండి.

శంక—అచ్ఛా- (వ్రాసి) ఏ దేఖో! సర్కార్ (వేరొక నగ యిచ్చును.)

పిచ్చి—కిమ్మత్ కిత్నా

శంక—సర్కార్- హం జూటాబాత్ బోల్తెనై

రామ—ఖరీదు చెప్పండి

శంక—ఇరవైరెండు వేలు

పిచ్చి—(దగ్గిఉనుంచుకొని) అబీక్యాహాయ్ తుమారాపాస్?

శంక—దేఖో- సర్కార్- (నగ లిచ్చును.)

పిచ్చి—నకో నకో వోఅచ్ఛానై! (రామసింగు నుద్దేశించి, క్యాహాయ్ రాంసింగ్! మేరాపేట్ మే బోత్ దరద్ హోతా. ఇదర్ సోడా పూరీ మిల్తేక్యా! మిలేతో జగన్నాథ్కా జల్దీ బేజ్ దేవ్. (వెండిగ్లాసు యిచ్చును.)

రామ—హా! సర్కార్ (గ్లాసు పుచ్చుకొని) అరే! జగన్నాథం. మహారాణీకి నిండా దాహంగావుంది సోడాలో అయిస్ వేయించుకొని యిందులో పోయించుకొని మిఠాయివగైరా లేమైనా త్వరగా తీసుకొనిరా.

జగ—మంచిది- (గ్లాసు పుచ్చుకొని నిష్క్రమించును)

రామ—(తనలో) ఇక్కడికి నగలు షావుకారు ఇంటిలోనుంచి దాటినవి. ఇంక నెమ్మదిగా నేను గూడా దాటాలి. (శంకరులాలును జూచి) క్యాజీసేట్ ఇప్పటిక్కి మహారాణీవారు పుచ్చుకొన్న నగల కిమ్మతు యెంతఅయింది లెక్కచూచినారా!

శంక—ఇంకా మహారాణీవారు యేమయినా పుచ్చుకొంటారేమో!

పిచ్చి—క్యాహాయ్ రామసింగ్! జగన్నాథ్ ఆయేనై క్యా? భోత్ టైమ్ హోగయా! ఫుస్కావాస్తే దుగ్రాజవాన్ హాయేతో జల్దీభేజ్ దేవ్. ఓబద్మాష్! ఆయేనై! బజార్మే వున్ క్యాకర్తే! ఐసాకర్నేతో కాం కైసా చెల్‌జాతే!

శంక—(తనలో) మహారాణీగారికి చాలాకోపం

రామ—(శంకరలాలుతో రహస్యముగా) చూశారా రాణిగారి వ్యాపారం? నాచేత మీరు మొదట నగలు కొనిపించమని మా దగ్గఱకువచ్చినారు. అంతా స్వయంగా చూచుకొంటారు.

పిచ్చి— క్యాహాయ్ రామశింగ్!

రామ—సర్కార్. దుగ్రాజవాన్ నై. జగనాథ్కు దేఖ్నాకువాస్తే హాంజాతే. (నిష్క్రమించును.)

శంక—(తనలో) ఈలాటివాళ్ళు వచ్చి రెండునగలు కొంటే సంవత్సరము వరకు వ్యాపారంలేకపోయినా పర్వాలేదు. (ఎదుటఁజూచి) ఆవెళ్లినమనుష్యులు యింకారాలేదేమి? పాపము రాణీగారికి దాహం చాలాజాస్తీగా అవుతువుందికాబోలు. (ప్రకాశంగా) మహారాణీసర్కార్! తుమారా! ముసద్దీ! ఆయేనై. మేరాఘర్మే దూద్‌హాయ్, లెకానాకువాస్తే హుకుందేవ్.

పిచ్చి—(తనలో) వీళ్ళు యింకారాలేదు. నాతో చెప్పడంలో నగలు మఱియొకచోటున దాచి మళ్లీవస్తామని. చెప్పినారు. వాళ్ళమాటలు నమ్మి యిందులో ప్రవేశించినాను. చివఱకు వీళ్ళునాకొంపగూండా తీసినారు.

శంక—(తనలో) మహారాణీగారు మాట్లాడకున్నారు. వాళ్లు వెళ్లి

యిప్పటికి నాలుగుఘంటలు అయింది. ఇంకా రాకపోవడం చూడగా చాలా చిత్రంగావుంది.

(వెంకన్నపంతులు ప్రవేశము)

వెంక—సెయిటి! రాంరాం.

శంక—రాంరాం. ఈవాళ నిండా ఆలశ్యంచేసినారు, రావడం.

వెంక—ఈ రోజున మాయింట్లో తద్దినం అని చెప్పలేదూ!

శంక—అవునవును. మర్చిపోయినాను.

వెంక—ఈసవారీ యెవరిది?

శంక—కాష్మీర్‌మహారాణీవారు నగలబేరం చేసినారు. 37000 వేల రూపాయల కిమ్మతు నగలు.

వెంక—దస్తు యిచ్చి వేశినారా!

శంక—ఇంకా లేదు. నగలు దగ్గర వుంచుకొన్నారు. ఈలోపుగా రాణీగారికి ఫలహారం తేవడానికి ఒకరు వెళ్లినారు. వారు రాక పోతే రెండోవారు గూడా వెళ్లినారు.

వెంక—మహారాణీగారు సవారీలో వున్నారా!

శంక—వున్నారు. మాట్లాడటం లేదు.

వెంక—(తనలో) ఇది యేదో మాయగావుంది. (ప్రకాశముగా) వారి చేతికిచ్చిన నగలుపేర్లు సరీగా పద్దులో వ్రాసియిస్తామని ఒకసారి అడిగి పుచ్చుకోండి.

శంక—(సవారికై చూచి) మహారాణీసర్కార్!

పిచ్చి—(తనలో) కొంప మునిగింది. వాళ్లు నన్ను యిక్కడ విడిచిపెట్టి నగలతో దాటినారు. నాకొంప మీదకు వచ్చింది. ఇప్పుడు నేనేమి చేయగలను? మాటలాడకుండా వూరుకొంటాను. దేవుడేమిచేస్తే అదే చేస్తాడు.

శంక—పంతుల్‌గారు! ఎంతపిలచినా రాణీగారు పలక రేమండీ!

వెం—వీరితాలూకు మనుష్యులు వెళ్లి యెంతసేపు అయింది?

శంక—పన్నెండు ఘంటలకు వెళ్లినారు.

వెంక—ఇది అంతా యేదో గోలగావుంది. మనమాలోచిస్తే లాభంలేదు. (సవారీదగ్గఱకు వెళ్లి రాణీగారూ, రాణీగారూ. (అని కేకలువేసి) సేట్‌గారూ. ఇంక ప్రయోజనంలేదు. ఇది గొప్పమాయ. పోలీసువారిని పిలుచుకొనివస్తేనేగాని రాణీగారు యెవరో బయలుపడరు. మీరిక్కడవుండండి. నేనువెళ్ళివస్తాను. (నిష్క్రమించును.)

శంక—అరే ఇది యేమిమోసంరా! (సవారిక్కై చూచి) రాణీసర్కార్. రాణీసర్కార్.

(పోలీసు యినస్పెక్టరు, జవాను ప్రవేశించుచున్నారు.)

పో. ఇ—క్యా సేట్‌జీ!

శంక—ఇనస్పెక్టరుసాబ్! ఏంచెప్పను. కాష్మీర్ మహారాణీగారు నగల బేరం వచ్చినారంటే కావలసిన నగలు యిచ్చినాను, సవారీలోవున్న రాణీగారు తీసుకొన్నారు. వీరికి ఫలహారములు తేవడానికి వెంట వచ్చిన యిద్దరుమనుష్యులు వెళ్లినారు. వీరు పిలిస్తేపలకర్.

పో. ఇ—ఏమోయి జవాన్. ఎవరో మంచి మోసమే చేసినారు.

పిచ్చి—(తనలో) నాకర్మం మూడింది. ఏదో రైలుస్టేషను దగ్గిర ఒక రూపాయయడబ్బులు సంపాయించుకొని బ్రతకకుండా యిది తెచ్చి పెట్టుకున్నాను.

పో. ఇ—(సవారీదగ్గఱకు వెళ్ళి) సవారీలోవున్న దెవ్వరు? మీరు నిజంగా మహారాణీలయితే మీఘోషాకు భంగముకలుగజేయకుండా చెప్పండి. లేకపోతే తలుపు మేమేతీస్తాము.

పిచ్చి—(తనలో) ఇంక ఇందులో కూర్చుంటే మాటదక్కదు.

(సవారిలోనుంచి యివతలకు వచ్చును.)

పో. జ—(ఇనస్పెక్టరుకు జూచి) ఇనస్పెక్టరుసాబ్! దీన్ని-చూడండి బలేరాణీ. వహావ్వా! రమణయ్య పూటకూళ్లయింటిమే వుండే పిచ్చి అరే. అరే.

పో. ఇ—ఏమిటి? ఏమిటి!

శంక—మానగల్ యేవి? యేవి?

పో. జ—ఇంకామానగల్ యేమ్టి? ఆమెల్లిన వాళ్లప్డే కట్కొని వెల్లినార్.

శంక—(గుండెలు కొట్టుకొనుచు ఎంతమోసం. ఎంతమోసం. 37 వేల రూపాయలనగలు కొంపముంచింది.

పో. ఇ—తొందరపడకు. (పిచ్చిని జూచి) నీకీ మహారాణీహోదా యేలావచ్చింది? సవారీ యేమిటి? నిజము చెప్పు. లేకపోతే తన్నులు తగులుతాయి.

పిచ్చి—(వడకుచు)అయ్యా! నేను అబద్ధంచెప్పను. ఎవరో యిద్దరు వారిపేర్లు నాకు తెలియవు. కాశ్మీర్ మహారాణీగారి దగ్గర వుద్యోగస్థలమని చెప్పి నాకు బట్టాతిండి యిచ్చి పోషిస్తామని చెప్పితీసుకొని వెళ్లి 10 రోజులయింది. వారు యీవూరు బయలునవున్న మేడలో దిగినారు. నాకు యీలా చేయవలసినదని వారు బోధించి యీ రాణీవేషంవేసి సవారిలో కూర్చుండ బెట్టి తెచ్చారు. వారు చెప్పిన ముక్కలన్ని సవారిలోకూర్చొనిచేసి నగలు పుచ్చుకొని వారు చెప్పినప్రకారం వాటిని వెండికూజాలో వేసి దాహముకావాలని వంకబెట్టి పంపించినాను.

శంక—నాకొంప నిలువునతీసేశావు. నీయమ్మకడుపుకాల.

పో. ఇ—ఛండాలంముండా! నీవు వాళ్లను ఎఱుగకుండావున్నావు? వీపు మీద నాలుగుపడితేనేగాని, యింకా నిజం బయలుదేరదు.

పిచ్చి—మీపాదాలసాక్షి. చంపండి. బ్రతికించండి. నాకు వాళ్లు యీ వేషం వేసి నాకొంపతీశారు.

శంక—వాళ్లు నీకొంపతీస్తే నీవు నాకొంపతీశావు. (పోలీసుఇనస్పెక్టరునుజూచి) ఇనస్పెక్టర్ సాబ్! తమరు ఈవిషయంలో నిండా శ్రద్ధ పుచ్చుకొంటేగాని లాభంలేదు.

పో.ఇ—సాధ్యమయినంతవరకు చూస్తాము. (పోలీసుజవానును జూచి) కాన్‌స్టేబిల్! ఈముండనుస్టేషనుకుతీసుకొనిరా. (నిష్క్రమించును.)

పో.జ—(పిచ్చిని చూచి) పద స్టేషన్కి. రైలుస్టేషను బ్రిడ్జిముందు కూర్చుని, తప్పతాగి, పిచ్చిపాటలుపాడుతూ, జట్కాబళ్లసాహేబులతో సరసవాడడం అనుకొన్నావుకామోసు. పద మక్కెలిరగేస్తారు.

(పిచ్చితో నిష్క్రమించును)

శంక—(తనలో) చూస్తూవుండగా కన్నుమూశారు. ఎంతలో కొంపతీశారు! ఈనగలుదొరికితేనేతిప్ప, ప్రాణాలుండవు. నేను యీలా బెంగపెట్టుకొని కూర్చోకుండా నేను కూడా స్టేషన్కువెళ్లి ఇనస్పెక్టరుగారిని పట్టుకొని వాళ్లజాడలు తీయించాలి. (నిష్క్రమించును)

రంగము - (శంకరులాలు - పిచ్చి కేకలు వేయుచు
ప్రవేశము)

శంక—ఆ. ముప్పైయేడు వేలనగలు! కొంపమునిగింది. డబ్బు. డబ్బు. పిచ్చి! మాయరాణీ! ఎంతమోసం! ఎంతమోసం! (ఇటునటు పరుగెత్తును)

వెంకన్న పంతులు.—(ప్రవేశించి) నగలు పోయినాయని యీతనికి పిచ్చి గూడా యెక్కేటట్టువున్నది. ఎంతప్రయత్నం చేసినా మోసంచేసిన వాళ్లు కనబడలేదని పోలీసువారు చెప్పగానే యీతని గుండె చెదరి పోయింది. నెమ్మదిగా యీతనిని యింటికి తీసుకొని వెళ్లుతాను. (ప్రకాశముగా) సేట్ గార్ ఏమిటీ గంద్రగోళం. బెంగపడితే కష్టం. ఈసొమ్ము మీకు ఒకసంవత్సరం వడ్డీ. రండి రండి.

(నిష్క్రమింతురు.)

ప్రహసనము (4) దొంగ ఉద్యోగము.

ఇందు వచ్చు పాత్రలు.

గుగ్గిళ్ల శెట్టి — కోమటి.

ఖాదర్ సాహెబు, గులామల్లీ — దేశసంచారులు.

నవాబ్.

గుమాస్తా

పోలీసు ఇనస్పెక్టరు.

పోలీసు జవాను.

పరిహాసనము (4) : దొంగ ఉద్యోగము.

రంగము:—కొట్టువద్ద గుగ్గిళ్ళసెట్టి కూర్చుని యుండగా ఖాదర్ సాహెబు, గులామల్లీ ప్రవేశము.

గుగ్గి—ఈవాళ నవాబు సాహెబులకు యేమికావాలి? సంచి గించి పట్టుకొని వచ్చినారు.

ఖాద—నీదగ్గిఱ మంచిగోధుమల్ వుండాయ్? అసల్ రకంవుండేతో దేవ్ దుస్రా వద్దు.

గుగ్గి—మనదగ్గిర సరుకు కల్తీ యేమీ వుండదు, పదిరోజులనుంచి మీరు నాదగ్గిర సరుకు తీస్కొని వెళ్తున్నారు. ఎప్పుడయినా తేడా యేవయినా వుందా? నెయ్యి యేమీవొద్దు? ఈవాళ కొత్త సరుకు వచ్చింది. కర్పూర వే!

గులా—అరే! గోధుమల్ మాట సెప్పవోయ్.

గుగ్గి—పట్టుకొని వెళ్లండి. సాహెబులూ మీకు మాకు బేరం యేవిటి? ఒక కాసు పోతే నేవి? నికార్సు సరుకు పట్టుకొని వెళ్లండి.

గులా—షావుకార్ బడా అద్మీజీ తూ!

గుగ్గి—నవాబులు యీవూళ్లో సాలారోజులు ముకాం వేశారు.

ఖాదర్—మేము చాలా పెద్దపనిమీద వచ్చివుండాం. దానికోషం చూస్తూండా. మానవాబుగారికి ఖత్ వ్రాసియుండాం. జవాబ్కు యెదుర్ షూస్తూండాం.

గుగ్గి—యేవిటో ఆపని? మీనవాబుగా రెవరు?

గులా—నీకేం తెలుస్తాది మాకీపని. మాకు నబాబుపేరు జబ్దాతుల్ అ్రకాన్ బాఖియత్ బాద్షా సయ్యద్ దోస్తు మహామ్మద్ ఆలీ మీార్ పాచ్ఛా నవాబ్ బహద్దర్.

గుగ్గి—ఓయీా బాబో ఇదేవి పేరండి!

గులా—మరేమి అనుకున్నావ్. మాకీపేర్లు మీారువినేతో వీాకీ గుండెల్ గాభ్రాహాజాతా!

గుగ్గి—ఆనబాబుగారిదగ్గిర మీాకు వుద్యోగాలా మేవిటి?

సయ్యా—అవునువోయ్. మాకీ అక్కడ హామల్‌దార్‌పని చలాయిస్తామ్. ఈయన జమాదార్. మానబాబుకు భోత్‌ఫిర్కాలు వుండాయి. ఏక్‌సాలుకు అర్వై రెండు లచ్చల్ హాళీరూపాయ్ వస్తుంది. నబాబ్ యెప్డూ హైదరాబాద్‌మే వుంటార్. కచేరి అంతా, ఆలీపూర్మే వుంటాది. మానబాబ్‌దగ్గిర తెలింగిమే లెక్కల్ వ్రాయడానికి ఏక్‌షరాబ్ కావాలా. ఆడ్కి వెతుకుతూవుండాం. అచ్ఛామనిషి మాకీ దొరికేతో ఆడ్కి నెల1కి అయిదువందల్ రూపాయి యిస్తార్.

గుగ్గి—(తనలో) ఏవిటి! ఈవింత. షరాబ్‌పనికి నెల కయిదువందల రూపాయల జీతవా? ఈపని నాకు యిప్పిస్తే బాగావుండును. (ప్రకాశముగా) సాహేబుగారూ ఆపనికి నాబోటివాళ్లు పనికి వస్తారా!

సయ్యా—మీాసంగతిమాకు ఏం తెలుస్తాది? మీార్ బాగా లెఖ వ్రాస్తార్?

గుగ్గి—నాసంగతి మీా రీవూళ్లో దరియాప్తు చేయండి. ఈ చుట్టుపట్ల గ్రామాల జనమంతా వడ్డీకట్టించుకోడానికి నాదగ్గరకే వస్తారు. లెఖ వ్రాయడంలో డొక్కబద్దలయ్యేటట్టు వ్రాస్తాను. తీసివేత హెచ్చవేత గుణకారం భాగారం కంఠోపాఠమే. వడ్డీలెఖలు కట్టడం మంచినీళ్ళు

తాగినట్లే. కావలిస్తే పరీక్ష చేసుకోండి. నూటికి నెల1కి వడ్డీ రూపాయి యేడుణాల కానీచొప్పున రు 753-6-3 కి, 11 నెలల, 5 రోజుల 1 పూటకి యెంతఅయిందో చెప్పమంటారా యేమిటి? పలకమీద లెఖ వేయకుండా చెప్పేస్తాను. రు 85-9-6 ల యాగాని మీద టోలి.

సయ్య—నువ్వు బడాఆద్మీలా వుండావు. పైకి దివానాలా వుండావు.

గుగ్గి—వట్టి డాబులు యెందుకండి?

గులా—మంచిమాట సెప్పావు.

గుగ్గి—మీన బాబుగారిదగ్గర వ రాబుపని మాకు యిప్పిస్తారా? మీకు మంచి యినాం యిస్తాను.

సయ్య—అరే! దివానా! నీవు మాకీ యినాం మిస్తావోయ్. చుప్రో, చుప్రో, హైసాబాత్ కబ్ బోల్ నకో. మీకి ఆవుద్యోగం కావల సివుండేతో నబాబుగారికి ఖత్ యీవ్వాళ వ్రాస్తాము కాని యేక్ బాత్ వుంది. వుద్యోగం యిస్తామనేతో నబాబ్ గారికి నజ్రానా రెండు వేలరూపాయిలు యివ్వాల.

గుగ్గి—ఓయబ్బో! ఇదొకటా!

గులా—అయితేనేం హోయ్. నజ్రానా యిచ్చినసొమ్ము మళ్లీ నబాబ్ గారు బక్రీద్ పండగలో మీకి యిచ్చేస్తారు. ఇది మాలో గౌరవం. సొమ్ముకా తుం డర్ నకో.

గుగ్గి—(తనలో) ఇచ్చినా యియ్యకపోయినా నెలకి అయిదువందలు. నాల్గు నెలలలో నజ్రాణా సొమ్ము జీతంలో వచ్చేసేస్తుంది (ప్రకాశముగా) సాహెబ్ గారూ! నజ్రాణాసొమ్ము యిచ్చేసేస్తాను. తమరు మామీద దయవుంచి నవాబ్ గారికి వ్రాయండి.

గులా—(తనలో) వీడు చల్లగా మనటోపీ మేపడ్డాడు. మనమకాం నుంచి

ఖత్ తెప్పించి యీడ్కి హైదరాబాద్ తీస్కొనిపోయి అక్కడ హాజామత్ చెయ్యాలి (ప్రకాశంగా) అరే. శెట్టి మేమీవాళ ఖత్ వ్రాస్తాము. గట్టిగా నీకుమేము యిప్పిస్తామ్. సబ్రాణాసొమ్ము తయార్ చేసి వుంచు.

గుగ్గి—(తనలో) నాకు యిక్కడవున్నది మూడుయకరములపల్లము. దీనిని అమ్మివేసి రెండువేలరూపాయలు పట్టుకొని వెళ్లుతాను. ఏమిటో పదేళ్లక్కడవున్నానంటే ఖర్చుపోను 40,000 వేలరూపాయలన్నా యింటికి తెచ్చుకోవచ్చు. (ప్రకాశముగా) ఎల్లాగో జాగ్రత్త చేసుకొంటాను.

సయ్య—అచ్ఛా! మేము మధ్యాన్నంవచ్చి మీయెదుట ఖత్ వ్రాస్తాము. మాకు గోధువలు యియ్యి.

గుగ్గి—రండి, లోపలవున్నాయి. కొలుస్తా. (నిష్క్రమింతురు.)

రంగము:—[హైద్రాబాదు. ప్రవేశము:—
గుగ్గిశెట్టి సయ్యదు ఖాదర్ గులామల్లీ.]

గులా—(తనలో) నబాబ్ దగ్గిరనుంచి హుకుంవచ్చిందని సెప్పి యీడ్కి-టోపీయేసి యిక్కడికి లాక్కొనివచ్చామ్. ఇంక యీడ్ని మకాంకు లాక్కొనిపోయి హాజామత్ చేసి కంపేశెయ్యాలా.

గుగ్గి—ఖాదర్ సాహెబ్ గారు. ఏవిపట్టణండీ హైద్రాబాదు! కన్నులు సెదిరిపోతున్నాయి.

సయ్య—ఇంకా యేంచూశావోయ్? రా.

(సందులోనుంచి తీసుకుని పోవుచుందురు.)

గుగ్గి—ఓయీబాబో నబాబ్ గారి బసంతి కెన్నిసందులు తిరిగొచ్చాము! అబ్బో! యియన్నీ నేను ఆనవాలట్టగలనా?

సయ్య—సెట్టీ. మనం నవాబ్ సర్కారు దేవిడీకి వచ్చాము. వారు తక్తు మీద కూర్చునివుంటార్. మీరు వారికి వంగి సలామ్ సేసి నజ్రానా అక్కడ పెట్టేతో పక్కన్ వుండె ముసద్దీ తీస్తాడు. భోత్ గౌరవం పేస్తార్ వార్ మీకు. మీరు భోత్ జాగ్రత్తగా వుండాలి. ఇదిగో దేవిడి. (తెర లేవగా మందిరములో సింహాసనము మీద నబాబును. ప్రక్క గుమాస్తాయు నుందురు)

నవా—(సయ్యదు ఖాదర్‌ను, గులామల్లీని చూచి) వచ్చార్ మీర్. మీకీ వ్రాసిన అచ్ఛా ముసద్దీ యీడేనా?

గుగ్గి—(తనలో) అబ్బా! యేవిదర్జా! మావైపున జమీందార్లు వీరి ముందెందుకు పనికివస్తారు? (వంగి సలాము చేసి, నజరానాను యెదుట బెట్టును)

నవా—అచ్ఛా!

గుమా—(రూపాయలు దీయును)

సయ్య—నవాబ్ సర్కార్. ఈ సెట్టి భోత్ హుందా కుటుంబం మనిషి, మంచి లెఖదార్.

నవా—సెట్టీ! మీకు సరిగా మాకు పని చేస్తూవుండేతో మీకీ యింకా యెక్వాజీతం యిస్తాం (గుమాస్తానుజూచి) క్యా ముసద్దీ! వుస్కానా మ్యాకపర్మానా దేవ్.

గుమా—(తనలో) వీళ్లు యీకోమటిని చక్కగా వలలో వేసికొని వచ్చినారు. (ఫర్మానా వ్రాసి, నవాబ్ సర్కార్) పర్మానా వ్రాసినాను.

నవాబ్—సెట్టికి విన్పించువోయ్. నామ్‌గీమ్ సరిగా వ్రాసేదివుందీ.

గుమా—సయ్యద్ ఖాదర్ గులామల్లీలు మన కిదివరకే వ్రాసి పంపివున్నారు. అందుచేత పేరు తెలుసునుగా- (సెట్టిని జూచి) సెట్టిగారూ!

వినండి. చదువుచున్నా(డు) "పచ్చిపులుసు గుగ్గిళ్లసెట్టికి- ఆలీపూర్ నవాబ్ జబ్బాతుల్ అక్రాన్ బాఫియత్ బాద్షా సయ్యద్ దోస్తు మహ్మద్ అలీమీర్ పాచ్ఛా బహద్దర్ వ్రాసిన హుకుం. మిమ్ములను ఆలీపూర్‌లో వున్న మాహుకూర్ ఠాణాలో షరాబుగా వుండుటకు నెల 1కి రూ. 500 యిచ్చే పద్ధతిని యేర్పాటుచేసినాము గనుక వెంటనేవెళ్లి యీహుకుం మా ఠాణాదారుకు చూపించి పనిలో చేరవలసింది.

దస్కతు.

గుగ్గి—(తనలో) ఇహ పరవా లేదు. పుణ్యం పండింది. (ప్రకాశముగా) ప్రభువుల చిత్తం.

నవాబ్—నీవు- ఆలీపూర్ వెళ్లాలి- నీతో సయ్యద్ ఖాదర్ గులాముల్లీలు వస్తార్.

గుగ్గి—నవాబుగారూ! అక్కడ నాకు × × × ×

సయ్యు—ఇంకా ఆట్టే మాట్లాడవద్దు వోయ్! నబాబ్‌గార్ చాలా ఇదిగావుండార్. నీకీ యెందుకు? సంగతిఅంతా ఆలీపురంలో చూస్కోవచ్చును. రా.

గుగ్గి—మంచిది మంచిది. నవాబ్ సర్కారుకు సలాం.

(తెరవాలును)

రంగము:—[హైద్రాబాదు పోలీసు స్టేషనుముందు గుగ్గిళ్లసెట్టి ప్రవేశము.]

గుగ్గి—(తనలో) ఆసాయిబు లెవ్వరో నిలువునా నాకొంపతీసేశారు. అయ్యో! ఇంకేవుంది. ఆలీపురంలో నబాబుగారి ఠాణా లేదు మన్నూ లేదు. కొంపగోడి అమ్ముకొని రెండువేలు యిల్లాతగలేశాను. ఆ నబాబు దొంగనబాబు. ఆసాయిబులు దొంగసాయిబులు. నా నోట్లో మన్నుకొట్టడానికి యీవేషాలేశారు. ఇన్నాళ్లనుంచి కష్టపడి

సంపాయించిన సొమ్ము ఒకనిమిషములో యెగిరిపోయింది. ఈపోలీసువారితో చెప్పుకుంటే యేవన్నా లాభంవుంటుందేమో! ఈవూరు నాకుకొత్త. నేనీవూరుకుకొత్త. నన్నెఱిగినవారెవ్వరూ లేరు. (ఎదుట జూచి) ఏవండో పోలీసువారు నన్ను రక్షించండి. బాబూ నాకొంప కగ్గి నిప్పంటించారు (కేకలు వేయును.)

(పోలీసు ఇనస్పెక్టరు ప్రవేశము.)

పో.ఇ—ఎవూర్బె నీది? స్టేషను ముందు గోలాచేస్తావు?

గుగ్గి—(లొనలో) ఇదంతా తురకమయం (ప్రకాశముగా) బాబూ మాది చాలాదూరం, కృష్ణాజిల్లా, కేసరిపల్లి. రక్షించాలి, ఆరిపోయిన దీపం యెలిగించాలి.

పో.ఇ—గోల చెయ్యక సంగతి చెప్పవోయ్.

గుగ్గి—మహారాజా ఏవిసంగతి? మావూరు యిద్దరుసాహేబులు వచ్చి మానవాబుగారికి తెలుగులెఖ్ఖలువ్రాసే షరాబుకావాలసిన్ని, నెల1కి రూ 500 జీతం యిస్తారనిన్ని, అందుకుగాను రూ 2000 లు నజరానా దాఖలుచెయ్యవలెనని చెప్పితే ఆశపడి వున్న పొలం కాస్త అమ్ముకొని రూపాయలుపట్టుకొని ఆసాయిబులతో యీవూరు వచ్చానండి. వాళ్ళు నన్ను యీవూళ్ళోవున్న ఆలీపూర్ నబాబుగారి దేవిడీకి తీసికొని వెళ్లితే నబాబుగారిని నేను చూచి మాట్లాడి నజరుయిచ్చాను. వారునాకు వుద్యోగం హుకుం యిచ్చారు. ఆలీపురానికి నాతోకూడా యిద్దరు సాయిబులుని పంపినారు. ఆ సాయిబులు నేను కలిసి టిక్కెట్లుపుచ్చుకొన్నాము. ఆలీపూర్ స్టేషనుదగ్గర దిగేటప్పటికి ఆసాయిబులు నాకు కనిపించలేదు. నవాబ్ హుకుంవుందని వాకబుచేస్తే అక్కడ ఏమిఠాణా లేదు. నవాబ్ లేడని చెప్పినారు.

పో. ఇ—అరే! బల్ మోషంలో పడ్డావువోయ్. ఆలీపూర్ నవాబ్, కోన్ ఫ్రాయ్? నీకీబాగా మెవరో టోపీవేశార్. నీకీ ఝూవ్రాళ్ళో హుకుం మెక్డయిచ్చార్? ఆయిల్లు మూజవాన్కి షూపిస్తావ్?

గుగ్గి—మహాపట్టం ఎల్లాచూపించను? ఈహుకుంచూడండి (ఇచ్చును.)

పో. ఇ—(చూచి) నిజంగా మోహర్ దస్కతు చూస్తే సర్కార్ మోస్తర్ వుంది. బడాచోర్. అరే! నీతో మేము మూజవాన్కి పంపుతాం. యిల్లుషూపించు. లేకపోతేలేద్. ఇక్డ ఆలీపూర్ నవాబ్ గివాబ్ యెవరులేదు. (ఎదుటఁ జూచి) జవాన్.

పో. జ—(ప్రవేశించి)జీ.

పో. ఇ—నీకి యీడితో యెళ్ళి దొంగహుకుం యిచ్చినాడు అని సెప్పుతాడ్. ఆయిల్లు సూసి దరియాప్తు జర్రాకరో. (నిష్క్ర—)

పో. జ—అరే. పద. నీవు కోట్టివా?

గుగ్గి—అవును బాబూ. నాడబ్బు నాకొస్తే నీకు పొగాకు యిస్తా.

పో. జ—బేజరుగుర్ బాత్ కైకుశే? చల్. యిల్లు షూపించు.

గుగ్గి—ఈసందే. (అనేకసందులవెంట వెళ్ళుచుండును.)

పో. జ—అరేక్యాపురే. యెక్డా కనిపించేదిలేదు.

గుగ్గి—ఈమోస్తరుగానే నన్నాసాయీబులు తీస్కొనివెళ్ళినారు. ఇప్పుడాయిల్లు ఆన్వాలుపట్టలేకుండా వున్నాను.

పో. జ—అరే బద్మాష్. మాంకు భోత్ కష్టం తెచ్చిపెట్టావుండావ్.

ప్రహసనము - 5 : గయ్యాళి భార్య.

—: ఇందువచ్చు పాత్రలు :—

విష్ణుశర్మ—పండితుడు

రామశాస్త్రి—విష్ణుశర్మ శిష్యుడు

గారీదేవి—రామశాస్త్రి భార్య

గుగ్గి—తిట్టకండీ సాహెబుగారూ! నేను కోవటి బిడ్డను.

పో. జ—అరే హైవాన్ జూటా రిపోర్టు కర్తేక్యా! దో లాతా దేత (కొట్టబోవును)

గుగ్గి—అయ్యో బాబో. ఇదేవిటండి? సొమ్ము పోయి దిమ్ముపట్టిం దన్నారు. కొట్టబోతా రెందుకండి?

పో. జ—నీ బాబూకు అచ్చిపుండాంవోయ్ నీతో తిరగడానికి? దొంగ మాటల్ సెప్తావ్. ఇది యెక్కడపిర్యాదు. చల్. చల్.

గుగ్గి—ఇంతపాప వేవిటండి?

పో. జ — బాత్ కర్ నకో. (కొట్టి నిష్క్రమించును)

గుగ్గి—(రోదనము చేయుచు) అయ్యో! ఇంకేవిటి చేసేది. ఆసాయేబులు నన్నేయింటికి తీసుకొని వెళ్లినారో తెలియదు. ఇంకెవరితో చెప్పుకోను? పైగా సొమ్ముపోయిందని చెప్పుకుంటే యీపోలీసాయన యీలాచేశాడు. నాపెళ్లాము మొగ వెళ్లాచూస్తాను? ఏవిటో సిన్నప్పుడు గుగ్గిళ్లమ్ముకోవడంచేత యీపేరువస్తే నేమి ఈమధ్యకొంచెంగా సిల్లరదుకాణం పెట్టుకొని ఘరానాగా బ్రతుకుతూవున్నాను. ఈ దొంగవుద్యోగంఆశమీద అన్నీఅమ్ముకొని తుదకు యీలా నోట్లో మన్ను కొట్టుకున్నాను. మళ్లీసిన్నప్పుడు పట్టుకొన్న గుగ్గిళ్లబుట్ట సేతితోపట్టుకోవాలి. వీళ్లదుంపల్ తెగ! వాడుసుయు యెప్పుడుతగిలి ఆ సాయిబుల తలకాయలు భడేల్మని పగుల్తాయో? ఈరాజ్యంలో యింకా గోలచేస్తావుంటే తన్నులు కూడతగుల్తాయి. నింపాదిగా కొంపకుచేరుకొంటాను.

(నిష్క్రమించును.)

ప్రహసనము - 5: గయ్యాళి భార్య.

రంగము:—[రామశాస్త్రి యింటిముందు విష్ణుశర్మ చేతిలో మూటతో ప్రవేశము.]

విష్ణు—(తనలో) నాశిష్యుడు రామశాస్త్రి నాయొద్ద సంపూర్తిగ విద్య నభ్యసించి నందుకుఁ దగినట్లు సంస్థానమునఁ బండితపదవి కూడ కలిగెనని విని నేనెంతయు సంతోషించి యాతనిఁ జూచుటకు వచ్చితిని. ఈతఁడు నాయొద్ద శుశ్రూష చేయు దినములలో గయ్యాళి యగు నాభార్య నన్నుదినమును దూషించు విధము మొదలగు సంగతులఁ జూచి నవ్వుచు నుండెడువాడు. అప్పుడు నే నీతనికి దత్కాలికముగ నీ కింతకంటె మంచిభార్య దొరికినప్పుడు చూచెదనని చెప్పుచు నుండెడివాఁడను. ఈతని భార్య కాపురమునకు వచ్చినపిదప నెన్నడును శిష్యుని గృహమునకు వచ్చియుండలేదు. కాని యీతఁడప్పుడప్పుడు మాయూరు వచ్చి దాంపత్యసుఖమున కేమియు లోటు లేదని చెప్పుచుండును. ఒకసారి నేను శిష్యునిఁజూచి ఈదంపతుల యనురాగమును గూడ గాంచి యానందించెదనుగాక! (ఎదుట జూచి) అదుగో! శిష్యుఁడు పిలువకుండనే తలుపుతీసికొని వచ్చుచున్నాఁడు.

(రామశాస్త్రి ప్రవేశించును.)

రామ—(గురువునుఁ జూచి తనలో) ఓహో! గురువుగారు వచ్చినారు. ఈయనను జూచి నాభార్య యేమి మండిపడునో కదా. నాసంసారము గుట్టు బయలుపడును. మాదాంపత్య మనురాగభరితముగ నున్నదని యీయనతో నప్పుడప్పుడు చెప్పినాను. విద్య నేర్పిన గురువు గృహమునకు వచ్చినప్పుడు గౌరవము చేయకయున్న యమర్యాద. కానిమ్ము. గురువుగారు వెళ్లేవరకును నన్నేమియు దూషించ వలదనియు, భయభక్తులు గలిగినదానివలె నటించు

మనియు నాభార్యను బ్రతిమాలుకొనెదను. (గురువుగారిని చూ ప్రకాశముగా) గురువుగారూ! నమస్కారములు. (చేతిలోని మూ తీసికొనును.)

విష్ణు—రామశాస్త్రి! సేమమేకదా!

రామ—తమ దయవలన; తమ రాక యెక్కడనుంచి?

విష్ణు—నిన్ను జూచి పెక్కుదినము లయినది. మీ దంపతుల నొక సారి చూచి, మీయనురాగవిశేషమునకు సంతసించి పోవలయునని తలంపుపుట్టి వచ్చితిని.

రామ—(తనలో) కొంపమీదికి తెచ్చినాడు. (ప్రకాశముగా) శిష్యునియందు దయయుండుటచేత వచ్చినారు. దయచేయండి.

(విష్ణుశర్మను లోనికి దీసికొనిపోయి వెంటనే ప్రవేశించి)

(తనలో) గురువుగారిని నెమ్మదిగా చావడిలో గూర్చుండబెట్టినాను. ఈయన రాక యింకా నాభార్య చూడలేదు. నెమ్మదిగా దానికి చెప్పి బ్రతిమాలుకొనవలెను. (ప్రకాశముగా భార్య నుద్దేశించి) ఒసే! ఒసే!

గౌరి—(ప్రవేశించి) ఓసేన్నూ వల్లకాదున్నూ ఎందుకు? ఏంపని మిగిలి పోతూవుంది ?

రామ—కేకలు వేయకుండా కొంచెము నామాట విను.

గౌరి—గొంతుక నొక్కకోమన్నావా యేమిటి?

రామ—ఒక్క చిన్నమాట. ఈవాళ మనయింటికి మాగురువుగారు వచ్చినారు.

గౌరి—నానెత్తిమీదకు యెవరినో తెచ్చిపెట్టినావు. నేను వండలేను. వీళ్లందరికి పిండాకుడు యెవరు పెడ్తారు?

రామ—అదికాదు. ముందు నామాటవిని తరువాత నీయిష్టం వచ్చినట్లు జరుపు.

గౌ—ఆయేడు పేదో యేడు.

రామ—మరేమీలేదు. ఈవాళ సాయింతరందాక నీవు నన్ను కటాక్షించవలెను. గురువుగారిని మర్యాదచేయవలెను. అదికాకుండా

ఆ[illegible]యె బుక.

మఱియు

అద్వైతబోధకములగు

అనంతోపనిషత్తు, వేదాంతడిండిమము,

బ్రహ్మనామావళి స్తోత్రము, నిర్వాణదశకమ్

శ్రీకృష్ణాష్టకమ్.

అనునవి దీనిలో గలవు.

రెండవ కూర్పు

OFFICE OF THE REGISTRAR OF BOOKS
26 JAN 1928
MADRAS

చెన్నపురి

శశిలేఖా ముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడి ప్రకటింపఁబడినది.

1928 సం॥

... ల మైన సం... ంథములు.

...ంజరి.—(10 వ కూర్పు) ... స్వరావళులు, హెచ్చుస్థాయివరుసలు, అలంకారములు, పిళ్ళారిగీతములు, గీతములు, స...జతులు, తానములు మొదల అంశములు గలవు.

ధర రు 0-5-0

2. గాయకపారిజాతము—(9 వ కూర్పు) ఇ... విశేష స్వరావళులు, హెచ్చుస్థాయివరుసలు, జంటవరుసలు, దాటువరుసలు, 85 ...ంకారములు, గీతములు, తాళపథకమునందమర్పబడిన 27 వర్ణములు అయావిద్వాంసులచే చెప్పబడిన 80 కృతులు, రాగమా...లికయు గలవు.

ధర రు 1-4-

3. సంగీతకళానిధి — (4 వ కూర్పు) ఇందు సంగీత శాస్త్రలక్షణాంశములు, మేళకర్తలు, 400 జన్యరాగముల ఆరోహణావరోహణ క్రమములు గల రాగ ప్రకరణము, రసకౌముది, అభినయదీపిక, దీక్షిత త్యాగరాజాదుల143 కృతులు, (ఇందు 20 కృతులు, 5 కర్ణామృతములు స్వరపరచబడినవి) జావళ్ళు, పదములు ఇత్యాదులు గలవు. ధర రు 1-4-0

4. గాయకలోచనము.—(2 వ కూర్పు) ఇందు స్వరప్రస్తారము, రాగప్రస్తారము, తాళప్రస్తారము, వేయిరాగములకు లక్షణము, అనేక పెద్దలు రచించిన 300 కృతులు ఇంక అనేక గొప్ప యంశములు గలవు.

ధర రు 5-0-0

5. గాయక సిద్ధాంజనం.—(మొదటిభాగము. 1-వ కూర్పు) ఇందు ద్వావింశతి శ్రుతిస్వరూపము, శ్రుతిజాతివిభాగ పత్రకము, మూర్ఛనాప్రస్తారము, 72 మేళకర్తలు, 400 జన్యరాగములు అకారాది ఛాయాస్వరములతో గూడిన 25 దీక్షితులకృతులు, 60 త్యాగరాయకృతులు, 2 కుప్పయ్యగారి కృతులు, 10 శ్యామాశాస్త్రులవారి కృతులు గలవు.

ధర రు 2-0-0

6. గాయకసిద్ధాంజనం— (రెండవ భాగము) ఇందు గాయక విద్వత్కవి జీవితములు, సంపూర్ణషాడవ ఔడవాది భేదములుగలరాగములఆరోహణావరోహణ క్రమములు, రాగముల ప్రస్తారక్రమము, ఛాయాస్వరములతో గూడిన 15 దీక్షిత, 60 త్యాగరాజ, 20 పట్నం సుబ్రహ్మణ్యయ్యరు, 15 తచ్చూరి శింగారాచార్యులకృతులును, జావళ్ళు, హిందుస్థాని, తిల్లానలు, మొదలగు అనేకాంశములు గలవు. ధర రు 3-0-0

7. గానేందుశేఖరం.— ఇందు పూర్వభాగమున 72 మేళకర్తలకును, అందలి జన్యరాగములకును దాదాపుగా 350 లక్షణగీతములు, పిదప తానములు, ఇంగ్లీషు స్వరములు, స్వరప్రస్తార విషయము గలవు. ఉత్తరభాగమున 35 త్యాగరాజయ్యగారి కృతులు పెద్దలుపాడిన పల్లవులు, 20 జావళ్ళు, 2 రాగమాలికలు, 5 తిల్లానలు, 12 పదములు స్వరపరచి వ్రాయబడినవి. ఇది సుమారు 400 పుటల గ్రంథము. ధర రు 3-8-0

8. భగవత్సారామృతము— ఇందు శ్రీ త్యాగరాజు రచించిన భజన సంప్రదాయకీర్తనలు గల పూర్వోత్తర భాగములును అందులకు సంబంధించిన ఇతర కృతులును, 60 స్వరపరచ బడినవి గలవు.

ధర రు 0-4-0

తచ్చూరు - నరసింహాచార్యులు,
గానోల్లాసినీశాల, (కాశీశెట్టి వీధివద్ద) 2 తంబునాయకర్ వీధి,
శశిలేఖా ఆఫీసు, ప్లవర్ బజార్ పోస్టు జి. టి. మద్రాసు.

శ్రీ సద్గురుభ్యో నమః

ఆత్మయోచిక.

REGISTRAR OF BOOKS
26 JAN 1928
MADRAS

శ్రీరాజయోగవిద్యావి
చారు మహోదారు నిర్వికారు సుయోగా
ధారుఁ బరిపూర్ణు నద్వయు
శ్రీరామబ్రహ్మగురుని సేవింతు మదిన్.

శా. స్వాంతంబందున సంతతంబును నఖండాద్వైతవిజ్ఞానవే
దాంతాభ్యాసవిచారధుర్యుఁ బరిశుద్ధార్థప్రబోధాఢ్యు లో
కాంతాచారవిచారదూరుని జగత్కల్యాణు సత్ప్రాణు శ్రీ
మంతుండై పరిపూర్ణుఁడై వెలుఁగు రామబ్రహ్మఁ బ్రార్థించెదన్.

క. శ్రీగురువరు కృపచేతను। బాగుగ నెఱుకను చరిత్ర ప్రజ్ఞాములు నా
యోగులు మెచ్చ రచింతును। లోగుటి గలయాత్మనేత్రులున్ ముద మొందన్.

క. ఎఱుక గలవారి కెల్లను। నిరవొందఁగ నెఱుకచరిత యేను నుడివెదన్
మఱ పుడిగి సాక్షి యగునా। యెఱుకను నేమఱక యుండు హేతువుకొఱకై.

క. ప్రాసములు యతులు గణములు। భాసురముగ నుంచవలెనుఁ బలికెద రేమో
వాసిగ గురువరచరణో। పాసకులకు నేల యిట్టిభ్రాంతులఁ బొందన్.

గీ. ప్రాసముల నెంచ గురుపదప్రాప్తి సుమ్మి
యతులు గురుపాదసేవను మతిని దలఁచి
గణము గురుభక్తజనములఁ గలసి యుంట
వెలఁగి యీభావము నెచేర్చి చెప్పువాఁడ.

క. స్వల్పగ్రంథ మ్మిది యని। యల్పులు వినఁ బూనరేమొ యందుకు వినుఁడీ
తెల్పెద నద్దములోపల। వెల్పులదొర జగము లిమిడి వెలుఁగఁగ లేదా.

క. మాయావాదుల నతిబహు। మాయల నొందించి ప్రజ్ఞ మాయించుఁజుమీ
మాయకు వెలి యాధీరుల। హాయిగఁ జిత్సౌఖ్యపదవి నందఁగఁజేయున్.

వ. అని మఱియు సద్గురుసార్వభౌము నేమని కొనియాడుచున్నా డనిన.

అటతాళం.

అట్టియెఱుక నిరంతరము మది - నలవరించి - మఱియును
పట్టు వదలక యుండు రామ - బ్రహ్మమును గొలుతున్ ‖

సకల వేదాంతార్థసారవి - చారకయౌడై ధీరత
ప్రకటమతి వెలుఁగొందు రామ - బ్రహ్మము నుతింతుగా॥
మతివికారము లేక నిరత మఖండ మార్గమున - ఘనమౌ
వ్రతము మాననిఘనుని రామ - బ్రహ్మము నుతింతుగా॥

వ. అని యిష్టదేవతా ప్రార్థనము చేసి క్రమంబున నెఱుక ప్రభావం బభివర్ణించెదను

జంపె.

జననమరణంబులను - బెనగొనఁగ నీయకను, అనుభవజ్ఞులు సదా - అలవడిన నె
ఱుక॥ కరణత్రయంబులను - నిరత మాత్మను దలఁచు, పురుషులను నెల్లపుడు - పరిగుఁ
డు నెఱుక॥ స్థిరబుద్ధి గలుగుసు - స్థిర వేద వేత్తలకు, మతి యెప్పుడుఁ గరతలా - మలక
వగా నెఱుక॥ అమలులై లోకదు - ర్భ్రమలు మానినయట్టి, సుమతులకు సతతంబు - చో
ర నిచ్చు నెఱుక॥ ధరను రామ బ్రహ్మ - గురుకటాక్షము గలుగ, నరుల క్షేమరనిర్భ-ర
రమైన దెఱుక॥

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనినయెఱుక యను వేదాంతగ్రం
థమునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

గీ. మరుపు చెందనియెఱుకకుఁ దరుణిభావ । సరణి నేర్పర్చి తత్త్వార్థసార మెల్ల
విశద ముగునట్టిశృంగార వేషచిహ్న । అందు నందముగాఁ జెప్ప నయ్యె నహహ.

ద్విపద.

శ్రీకరంబై మునిసేవ్య మైనట్టి । యేకాంత స్థూలసూక్ష్మాకారములను । దగుల
నందున మునుల్ తగ నెఱుక యనుచు । సుముఖులై మఱిఁ దలంచుచుఁ గనంబడియె ।
వాచకములఁ దనను వాఙ్గోచరము గాదు । ఏమాపులకుఁ జిక్కదామాపుదక్క । అ
దియు నెట్లన్నఁ బూర్ణాద్వైత మనెడి । సదమలవస్త్రంబు చక్కగా గట్టి । నిగమార్థప్ర
తిపాదనిశ్చయం బనెడి । బిగువుర్రైక దొడంగి ప్రియమైన తెల్వి । అలవడఁ దిలక మం
దఱకుఁ గాన్పింప । వలరంగఁ బెట్టి కామాదిశత్రువులఁ । బొందని పాపటబొట్టు ధరిం
చి । సంశయాపహితవిత్తాన్వాఖ్యమను కొప్పు । జారకుండఁగఁ దీర్చి సంతతానంద । మూరా
గిడిబిళ్ళ యడియుంచుఁ జేర్చి । నిత్యమై సత్యమై నిర్మలంబైన । ముక్త్యంపు ముంగర ముదము
నఁ బెట్టి । కాలుసుసీలసత్కళకళాంజనము । చాలఁ గన్నులఁ దీర్చి శాస్త్రాగమార్థ । ము
లఁ గలయనుభవమూలసువర్ణ । కలితభూషణము లుత్కలిక నమర్చి । గురుపాదభక్తియుగా
నోమరై నబుట్ట । శిరమునఁ బెట్టి సద్గురుకృపచేతఁ । దనయందుఁ గన్న సత్యాత్మ యాన్తన
యు । నసువొందఁ దనచెంక నమరంగఁ గట్టి । గురుకటాక్షం బనుకోల చేపట్టి । మరపు
కైనట్టి దుష్కార్గుల కల్ల । నెఱుక యిట్టి దటంచు గుఱి విశ్వసింప । నెఱుక చెప్పాటక
ను యొఱుకత వచ్చె॥